నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 20 | శనివారం, 20 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-






# వనమే మనం..

**రంగారెడ్డి వాస్తవ తెలంగాణ** కాలుష్య రహిత నగరాన్ని నిర్మించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్లుతుందని, ఎవరు అడ్డుకోవాలని చూసినా, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఏడ్చుకుంటు పొర్లాడినా కాలుష్య రహిత భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మించి తీరుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లో కేబీఆర్ పార్కుకు దీటుగా ఎల్బీనగర్ ప్రాంత ప్రజలకు కూడా 420 ఎకరాల పార్కు నిర్మాణం చేసేందుకు.. నిధులు ఇచ్చి పార్కును అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. గురువారం రంగారెడ్డి జిల్లాలోని గుర్రం గూడ ప్రాంతంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని, 420 ఎకరాల్లో పార్కును సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ అధ్యక్ష?తన జరిగిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. ఎల్బీనగర్ ప్రాంత ప్రజలంటే తనకు అభిమానమని, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత... తనను ఎంపీగా గెలిపించింది ఈ ప్రాంత ప్రజలేనని గుర్తు చేశారు. ఆ రోజు మనం నమ్ముకున్న వారు మనల్ని మోసం చేసి... మంత్రి పదవి కోసం ఒకరు.. కార్పొరేషన్ పదవి కోసం ఒకరు కన్నతల్లిలాంటి పార్టీని వదిలి వెళ్లారని పార్టీ మారిన నేతలను ఉద్దేశించి అన్నారు. 'నా సొంత ఊరు కొండరెడ్డి పల్లికి వెళ్లితే ఎంత అనుభూతి ఉంటుందో... ఈ ప్రాంతానికి వచ్చినా అంతే అనుభూతి ఉంటుంది- అని సీఎం అన్నారు. గత ప్రభుత్వాలు ఒక ప్రాంత అభివృద్ధి కోసం మాత్రమే పని చేశాయని.. ఎల్బీనగర్, ఇబ్రహీం పట్నం ప్రాంత అభివృద్ధి పట్ల ఆలోచన చేయలేదన్నారు. కొత్తపేట ఫ్రూట్ మార్కెట్ కోహెడకు తీసుకెళ్లి తాత్కాలిక షెడ్లు వేస్తే అవి గాలికి ఎగిరిపోయాయని తెలిపారు. ఆ మార్కెట్ ను అంత ర్జాతీయ ప్రమాణాలతో నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.అది త్వరలో అందుబా టులోకి రానుందన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేసి.. అంతర్జాతీయ పెట్టుబడులు ఈ ప్రాంతానికి తీసుకోచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తు ంటే... కొంత మంది దుర్మార్గులు అడ్డుకు నేం దుకు కుట్రలు చేస్తున్నరని ఆరోపించారు. 7లో.

# అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టు సమన్లు



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో రోజున హైదరాబాద్‌లోని ప్రముఖ సంధ్య థియేటర్ కు నటుడు అల్లు అర్జున్ రాకతో అభిమానులు, ప్రేక్షకులు భారీ సంఖ్యలో తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసు విచారణలో భాగంగా అల్లు అర్జున్‌తో పాటు మిగిలిన నిందితులకు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. రాబోయే సోమవారం నాడు కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ న్యాయస్థానం తన ఉత్తర్వుల్లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. 'పుష్ప 2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఈ దురదృష్టకర తొక్కిసలాట ఘటన అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి దాఖలైన ఛార్జ్‌షీట్‌లో పోలీసులు అల్లు అర్జున్‌ను ఌ11గా చేర్చారు.

# జులై ఒకటి నుంచి 11 శాతం ఫిట్‌మెంట్

7

# ప్రాణాలు తీసుకున్న.. ఫ్యామిలీ

- శ్రీకాకుళం జిల్లా పలాసలో విషాదం
- కుమారుడు, కుమార్తెతో సహా తల్లి ఆత్మహత్య
- కలహాలే కారణమంటున్న పోలీసులు

## రైలు పట్టాలపై మూడు శవాలు



**వాస్తవ తెలంగాణ** శ్రీకాకుళం జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసు కుంది. పలాస తాళభద్ర రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలపై ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి మృతదేహాలు లభ్యమవడం స్థానికంగా కలకలం రేపింది. మృతులను కోటబొమ్మాళి మండ లం చలమయ్యపేట గ్రామానికి చెందిన తల్లి గేదెల పూజిత, ఆమె కుమారుడు కు శాంత్ (5), కుమార్తె దీక్షిత (3)గా పోలీసులు గుర్తిం చారు. కుటుంబ కలహాల వల్లే పూజిత తన పిల్లలతో కలిసి శుక్రవారం తెల్లవారుజా మున రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని పోలీసులు ప్రాథమి కంగా అనుమానిస్తున్నారు. అయితే, ఇది ఆత్మహత్యా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో నూ దర్యాప్తు జరుపుతు న్నారు. ఘటనా స్థలానికి చేరుకు న్న పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహా లను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తర లించారు. ఒకే ఇంట్లో ముగ్గురు మృతి చెందడంతో చలమయ్యపేట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



# పసుపు, ఎర్రజెండాతో రాష్ట్రానికి నూతన ఎజెండా

**కరీంనగర్: వాస్తవ తెలంగాణ** ఆడబిడ్డలకు పసుపు అంటే ఎంతో పవిత్రమైన దని పసుపు జెండా, ఎర్ర జెండా కలిసి రాష్ట్రంలో నూతన ఎజెండా తీసుకువస్తామని టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. గురువారం పెద్దపల్లి జిల్లా ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3లో హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహ్మద్ తో కలిసి బాయి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో ప్లేడేల విషయంలో కొంత తప్పు జరిగిందని దానిని సరిదిద్దుకుంటామని అన్నారు. మెడికల్ ఉద్యోగాలు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ కుట్ర చేస్తోందని మండి పడ్డారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కండెం సురేష్,సాజన్,దావు రమేష్, రత్నాకర్ రెడ్డి,అనిల్ రెడ్డి, అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత పర్యటనలో స్వల్ప ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.

**కోటరీ రాజకీయాలు ఉండవు : కవిత**

తెలంగాణను హస్తగతం చేసుకోవాలనే కుట్రతోనే పవన్ కల్యాణ్ వెనుక ఉండి బీజేపీ నడిపిస్తోందని తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. కరీంనగర్‌లో నిర్వహించిన'తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు -- సాధన' రౌండ్ టేబుల్ సమావేశం ముగింపు సందర్భంగా ఆమె మాట్లాడారు. పవన్ కల్యాణ్ రూపంలో మేకవన్నె పులిలా బీజేపీ వస్తోందని, ఆ పార్టీ డైరెక్ట్‌గా పోటీ చేస్తే 8 సీట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్‌తో ఏదో మాట్లాడిస్తే తెలంగాణ ప్రజలు ఆవేశంగా స్పందిస్తారని భావిస్తు న్నారని, జీహెచ్ఎంసీ చుట్టుపక్కల ప్రాంతాల విలీనం వెనుక కూడా కుట్ర దాగి ఉందన్నారు.

బీజేపీ వస్తే మన సంస్కృతి దెబ్బతింటుందని, మైసమ్మ, దుర్గమ్మ లాంటి ఊరి దేవతలు ఉండరని, ఒకటి రెండు దేవుళ్లను మాత్రమే పూజించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ?గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కోటరీ రాజకీయాల వల్ల తాను కూడా బలయ్యానని, అందుకే టీఆర్ఎస్-2 లో కోటరీ వ్యవస్థ ఉండదని కవిత స్పష్టం చేశారు. ఇన్నాళ్లూ మగ నాయకుల పాలన చూశారని, తనకో అవకాశం ఇస్తే మార్పు ఏంటో చూపిస్తానన్నారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలను త్వరతగతిన పూర్తి చేయాలి



హైదరాబాద్: వాస్తవ తెలంగాణ రాష్ట్రంలో నిర్మాణ దశలో ఉన్న మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్దిష్ట కాలపరిమితితో పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో ఆయన మైనారిటీ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ తో కలిసి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. క్రైస్తవుల సంక్షేమానికి ప్రత్యేకంగా రూ.50 కోట్ల ఖర్చు చేయనున్నట్టు వెల్లడించారు. (మిగతా 7లో..)

# సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం -- కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సాయిబాబా నగర్ మరియు బాచుపల్లి ప్రాంతాలకు చెందిన అంబుగోల ప్రసాద్ , మేకల రుద్రమదేవి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్సకు అవసరమైన ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన హన్మంత్ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో బాధితులకు వైద్య చికిత్స మరియు శస్త్రచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.6,00,000/- (ఆరు లక్షల రూపాయలు) మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా మంజూరైన CMRF -- LOC పత్రాలను కొలన్ హన్మంత్ రెడ్డి



బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, “సీఎం సహాయనిధి పేద ప్రజలకు గొప్ప వరం. ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందలేని వారికి ప్రభుత్వం అండగా నిలుస్తూ వారి జీవితాల్లో ఆశను నింపుతోంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు







**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** భారతదేశమే తన కుటుంబంగా భావిస్తూ, దేశ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కుటుంబ వారసత్వాన్ని కొనసాగిస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ మంచితనం తన కులంగా, త్యాగం తన మతంగా భావిస్తూ, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తున్న భావి భారత ప్రధాని, యువనేత రాహుల్ గాంధీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో, బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ముత్యం రెడ్డి, బుయ్యని శివ కుమార్, డీసీసీ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ, ఆయనకు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాలపై కృషి చేస్తా..చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మండలం పొద్దుటూరు గ్రామంలో ఐదున్నర కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్ల పనులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పొద్దుటూరు గ్రామం నుండి తంగడపల్లి రోడ్డు వరకు ఈ రోడ్డు చాలా అద్వానంగా మారిందని అందుకోసం ఈ రోడ్లను శాశ్వతంగా సిసి రోడ్లుగా మారుస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నదని తెలిపారు. గ్రామాలలో కావలసిన మౌలిక సదుపాయాలపై తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నరసింహ, పిసిసి సెక్రెటరీ కె. ఉదయ మోహన్ రెడ్డి, శంకర్ పల్లి పిఎసిఎస్ మాజీ చైర్మన్ బి. మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బొల్లారం వెంకటరెడ్డి, ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్, ఎంపీ ఓ గిరిరాజు, ఏపీవో నాగభూషణం, మాజీ సర్పంచ్ కె. శ్రీనివాస్, నాయకులు కె. జంగారెడ్డి, కాంతి రెడ్డి, మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం, పలు గ్రామాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ వారి సమస్యల పరిష్కారమే నా ప్రథమ కర్తవ్యం - ఎమ్మెల్యే, కె.పి. వివేకానంద్





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని వారి నివాసంలో వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరించి, ఎంతో ఓర్పుతో వారి సమస్యలను ఒక్కొక్కటిగా విన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ తదితర స్థానిక సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు.అలాగే పలువురు స్థానిక ప్రజలు, సంఘాల ప్రతినిధులు మరియు అభిమానులు తమ కుటుంబ, సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే కి అందజేసి ఆయా కార్యక్రమాలకు హాజరు కావాలని ఆహ్వానించారు. వారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేస్తూ, సాధ్యమైన మేరకు కార్యక్రమాలకు హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని ప్రజలు ఈ సందర్భంగా అభినందించారు.



# జీడిమెట్ల పరిశ్రమలు మరిన్ని ఉద్యోగాలకు నాంది పలకాలి -- పీఎంవీబీఆర్‌వై పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపు






**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....**ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన లబ్ధిదారులకు ప్రోత్సాహక నగదు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌శుక్రవారం జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్‌లో ప్రాంతీయ ఉపాధి కార్యాలయం కూకట్‌పల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన (పీవీ-ఎదీ౯) లబ్ధిదారులకు ప్రోత్సాహక నగదు పంపిణీ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రోత్సాహక నగదు అందజేసి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి మరియు పారిశ్రామిక ప్రగతిని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఉద్యోగ జీవితాన్ని ప్రారంభిస్తున్న యువతకు ప్రారంభ దశలో ప్రోత్సాహం అందించేందుకు ఫస్ట్ టైమర్ ఉద్యోగులకు రూ.15,000 వరకు ఒకేసారి ప్రోత్సాహక నగదు అందించడం ఈ పథకం ప్రత్యేకత అని తెలిపారు. దీంతో యువతలో ఆత్మవిశ్వాసం పెరిగి, ఉద్యోగ రంగంలో మరింత సమర్థవంతంగా రాణించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.అదేవిధంగా, అదనపు ఉద్యోగ అవకాశాలు కల్పించే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించడం ద్వారా ఉపాధి సృష్టిని వేగవంతం చేయడమే కాకుండా, దేశంలో అధికారిక ఉద్యోగ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని అన్నారు.కూకట్‌పల్లి (కేపీ) సర్కిల్ పరిధిలో కుత్బుల్లాపూర్ జోన్ తో సహా ఈ పథకం ద్వారా 242 యజమానులు సుమారు రూ.2.39 కోట్ల ప్రోత్సాహకాలను పొందగా, 9,841 మంది ఉద్యోగులు సుమారు రూ.5.29 కోట్ల ప్రయోజనాలను పొందినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ గణాంకాలు ఉద్యోగ కల్పనలో పరిశ్రమలు, యువత చురుకుగా భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా మరిన్ని సంస్థలు లబ్ధి పొందడంతో పాటు స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యంగా తయారీ రంగంలోని సంస్థలకు నాలుగు సంవత్సరాల పాటు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా కొత్త పరిశ్రమల స్థాపనకు, ఇప్పటికే ఉన్న పరిశ్రమల విస్తరణకు ఈ పథకం దోహదపడుతుందని తెలిపారు.జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలుస్తోందని, ఇక్కడి పరిశ్రమలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని మరిన్ని ఉద్యోగ అవకాశాలను సృష్టించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. యువతకు ఉపాధి, పరిశ్రమలకు




ప్రోత్సాహం, దేశానికి అభివృద్ధి అనే త్రిసూత్రంతో ఈ పథకం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పి.ఎఫ్. కమిషనర్ సురేందర్ కుమార్, మరియు పి.ఎఫ్. ఉప కమిషనర్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్, ఎన్.ఐ.సి. హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్, అలాగే జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షులు కె. సాయి కిషోర్ మరియు సభ్యులు, పారిశ్రామికవేత్తలు, లబ్ధిదారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# వెంకన్నహిల్స్‌లో ప్రజా సమస్యలపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

- ★డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్ సమస్యలపై నివాసితుల వినతి
- ★వర్షపు నీటి నిల్వతో రోడ్లు, కమ్యూనిటీ హాల్‌లో ఇబ్బందులు
- ★సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన జీహెచ్ఎంసీ, మంజీరా, విద్యుత్ శాఖ అధికారులు
- ★త్వరితగతిన పరిష్కార చర్యలు చేపడతామని డిప్యూటీ కమిషనర్ హామీ

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వెంకన్నహిల్స్ కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై జీడిమెట్ల జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. కాలనీలోని డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా, విద్యుత్ అంతరాయాలు, వర్షాకాలంలో రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండటం వంటి సమస్యలను స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జీడిమెట్ల డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్, ఏఎంఓహెచ్ డాక్టర్ కవిత, డీఈ బాలమురళి, ఏఈ ఆభిరామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, మంజీరా విభాగం అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది కాలనీలో పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. వర్షాకాలంలో కాలనీలోని పలు రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నివాసితులు అధికారులకు వివరించారు. అలాగే కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ ఫ్లోర్‌లోకి వర్షపు నీరు చేరి నిల్వ ఉండటంతో సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. మంజీరా మంచినీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థలోని లోపాలు, విద్యుత్ సంబంధిత ఇబ్బందులను అధికారులు పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. వెంకన్నహిల్స్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కాలనీలోని ప్రధాన సమస్యలను



అధికారులకు వివరించి, శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచి, అవసరమైన చర్యలను త్వరితగతిన చేపడతామని జీడిమెట్ల డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో వెంకన్నహిల్స్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాకాలంలో తీసుకోవలసిన ముందు జాగ్రత్తల చర్యలపై మున్సిపల్ కార్యాలయంలో సమావేశం పాల్గొన్న చైర్ పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్...



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** రానున్న వర్షాకాలం దృశ్య ముందు జాగ్రత్త చర్యలుగా శంకర్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో మున్సిపల్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న పలువురు అధికారులకు సూచించారు. రోడ్లపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా



ఎత్తుగా పోసిన మట్టి కుప్పలను వెంటనే తొలగించాలని చైర్ పర్సన్ కోరారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివసిస్తున్న వారిని వెంటనే ఆ ఇండ్లను ఖాళీ చేయించి మరమ్మతులు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, శంకర్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, స్థానిక సీఐ మీర మసద్దరలి, మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బి. ఆనంద్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో వైభవంగా రజతోత్సవ వేడుకలు...









**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్:-** మెదక్ అయ్యప్పస్వామి ఆలయ రజతోత్సవ వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మూలవిరాట్‌కు ఫలపంచామృత మహాభిషేకం నిర్వహించగా, రంగంపేట మదనానంద పీఠాధీశ్వరులు మాధవానంద సరస్వతీ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ గోపుర శిఖరానికి భక్తులు అభిషేకం నిర్వహించారు. అంతకుముందు అష్టోత్తర శతకలశ స్థాపన పూజలు నిర్వహించగా, నవగ్రహాలు, ఆంజనేయస్వామి, శివలింగానికి జలాభిషేకాలు చేశారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అయ్యప్పస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,డీఎస్పీ హరిశ్చంద్రారెడ్డి ఆలయ శిఖరానికి అభిషేకం నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**రథయాత్రలో భక్తుల సందడి**

వేడుకల్లో భాగంగా సాయంత్రం నిర్వహించిన రథయాత్రకు భక్తులు భారీగా తరలివచ్చారు. అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని రథంపై అలంకరించి పట్టణ ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. కేరళ వాయిద్యాలు, మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్థానిక ఆలయం నుంచి ప్రారంభమైన రథయాత్ర మార్కెట్, జేఎన్‌రోడ్డు, రాందాస్ చౌరస్తా, ఎంజే రోడ్డు, పాత బస్టాండ్ మీదుగా కొనసాగింది. అనంతరం ఆలయంలో లలిత, విష్ణు సహస్రనామ పారాయణాలు నిర్వహించారు.

ఈకార్యక్రమంలో వేదపండితులు వైద్యశ్రీనివాస్, వైద్యమణికంఠ, అశోక్, మున్సిపల్ చైర్పర్సన్ రాధిక, మాజీ చైర్మెన్లు భట్టిజగపతి, మల్లికార్జున్ గౌడ్, చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ఆలయ బాధ్యులు వీర్ కుమార్ , రామాంజనేయులు, చక్రపాణి, కొండ శ్రీనివాస్, వెంకట్ నారాయణ, ఉప్పల శ్రీనివాస్, పార్థివనాథ్ రాజు, రమేశ్ ,రాజన్ పాల్గొన్నారు.

# చదువే భవిష్యత్‌కు బంగారు బాట

**ప్రతి చిన్నారి బడిబాట పట్టాలి ఎంఈఓ శంకర్**

**సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం**

**విద్యార్థులకు పలకలు, బలపాల పంపిణీ..**









**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ :**చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం, ఉన్నత స్థానం లభిస్తాయని ఎంఈఓ శంకర్ అన్నారు. మెదక్ పట్టణంలోని ఫతేనగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం విద్యా వేడుకగా మారింది. చిన్నారుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ ఎంఈఓ శంకర్ మాట్లాడుతూ..విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిని కూడా ప్రభావితం చేసే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్య అందించాలని పిలుపునిచ్చారు. అక్షరాభ్యాసంతో ప్రారంభమయ్యే విద్యా ప్రయాణం ఉన్నత శిఖరాలకు చేర్చగలదని ఆయన అన్నారు. చిన్నారుల్లో విద్య పట్ల ఆసక్తి పెంపొం దించేందుకు ఇలా ంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. సత్యసాయి సేవా సమితి ప్రతి నిధులు మాట్లాడుతూ... విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందిం చడం ద్వారా విద్యాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తున్నామని చెప్పారు. సమాజ సేవే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు. కార్యక్ర మంలో విద్యా ర్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్య క్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు, దేశభక్తి ప్రదర్శ నలతో చిన్నారులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజమణి, గౌస్ ఖురేషీ, ప్రధానోపాధ్యాయుడు దేవాజీ అశోక్, ఉపాధ్యాయులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ



**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ ప్రతినిధి:-** మెదక్ జిల్లా న్యాయస్థాన పరిధిలో ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాజీ పడదగిన కేసులన్నింటినీ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకుని ప్రజలు సంతోషంగా జీవించాలని సూచించారు. ప్రతి వ్యక్తిలో క్షమాగుణం, పరస్పర అవగాహన ఉండాలని అన్నారు. రాజీ ద్వారా వివాదాలను పరిష్కరించుకుంటే మానసిక ప్రశాంతత లభించడంతో పాటు కుటుంబాలు, సమాజంలో సఖ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. క్షణికావేశంలో నమోదైన అనేక కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా భార్యాభర్తల మధ్య తలెత్తే విభేదాల విషయంలో కౌన్సెలింగ్ అందించి రాజీ కుదిరేలా చర్యలు తీసుకుంటామని, తద్వారా వారి భవిష్యత్తు మెరుగుపడుతుందని వివరించారు. మెదక్ జిల్లాలో ఇప్పటివరకు సుమారు 3 వేల కేసులు రాజీ ద్వారా పరిష్కారమైనట్లు వెల్లడించారు. రేపు నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్‌లో కూడా పెద్ద సంఖ్యలో కేసులను పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ అడిషనల్ కోర్టు జడ్జి సుబవల్లి, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వినోదం ముసుగులో నిజం కనుమరుగు

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** ప్రస్తుతం మీడియాలో ఎంటర్‌టైన్‌మెం ట్‌కు అధిక ప్రాధాన్యత పెరగడంతో నిజం కనుమరుగవుతోందనీ, ప్రజా కోణంలో ఆలోచించే ప్రత్యామ్నాయ మీడియాకు ఇదో పెద్ద సవాల్ అని ప్రజాశక్తి పూర్వ సంపాదకులు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి అన్నారు. గురువారం హైదరా బాద్‌లోని నవతెలంగాణ కార్యాలయంలో ఎంహెచ్ 25వ వర్ధంతి సభను నిర్వహించారు. అంతకు ముందు ఎంహెచ్ విగ్రహానికి పూలమాలలేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ సీజీఎం పి ప్రభాకర్, ఎడిటర్ రాంపల్లి రమేశ్, టెన్ టీవీ మాజీ ఎండీ వేణుగోపాల్, పలువురు జీఎమ్‌లు, బోర్డు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం 'ప్రత్యామ్నాయ జర్నలిజం -సవాళ్లు 'అనే అంశంపై ఎడిటర్ రాంపల్లి రమేష్ అధ్యక్ష?తన నిర్వహించిన సదస్సులో తెలకపల్లి రవి మాట్లాడారు. జర్నలిజాన్ని రాజకీయాలతో మేళవించటం మోటూరి హనుమంతరావు(ఎంహెచ్) ప్రత్యేకతని అన్నారు. ఎంహెచ్ మార్గాన్ని, జీవితాన్ని గుర్తు చేసుకోవటమంటే..జర్నలిజం వృత్తిలో నూతనోత్తేజాన్ని పొందటమేనని చెప్పారు. ఆయన అక్షరాల రూపశిల్పి, ఉద్యమాల మార్గదర్శి అని చెప్పటంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదన్నారు. గతాన్ని, వర్తమానాన్ని ప్రజల కోణంలో చూపించటం వల్ల సమాజానికి ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. అయితే మారిన పరిస్థితుల్లో మీడియాలో వేగం పెరగటంతో అసలు విషయం పోయి కొసరు విషయం ప్రచారం పొందుతున్నదని అన్నారు. ముఖ్యంగా ఎంటర్‌టైన్‌మెంట్ విషయాలకు ఎక్కువ ప్రాధాన్యత పెరిగిందని తెలిపారు. ఆకర్షణ, ఆకట్టుకోవటం, కట్టిపడేయటం దాని లక్ష?ణంగా ఉంటోందన్నారు. దీంతో అసలు విషయం కనుమరుగవుతోందని చెప్పారు. ఎంటర్‌టైన్‌మెంట్ ఎంత ఎక్కువ పెరిగితే ఎమోషన్, ఎడ్యుకేషన్ అంతగా తగ్గుతాయని వ్యాఖ్యానించారు. ఇప్పుడు అంతటా ఇదే జరుగుతోందని వివరించారు. ఫలితంగా మీడియాలో కమర్షియల్ విలువలు పెరుగుతున్నాయని తెలిపారు. మీడియాను మనం శాసిస్తున్నామా మీడియా మనల్ని శాసిస్తున్నదా అనేది ప్రశ్నగా మారిందని పేర్కొన్నారు. సోషల్ మీడియాకు విశ్వసనీయత తక్కువ, విస్తృతి ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

# ఎమ్మెల్యే క్యాంపు ఘనంగా కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు**



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ టౌన్:–** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుగుల. గంగాధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా భూపతి రాజు మాట్లాడుతూ..రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమని, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజానాయకుడని కొనియాడారు. వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా పాదయాత్రల ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని యువతను ఏకం చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు.పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుగుల గంగాధర్ మాట్లాడుతూ..రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడటానికి రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని అన్నారు. దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆయన నాయకత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హాఫీజ్ మోల్‌సాబ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొజ్జ పవన్, మేడం బాలకృష్ణ, కౌన్సిలర్లు గంట సంపత్, శివరామకృష్ణ, ఎరుకల నరసింహులు, హరిత నర్సింగ్ రావు, శశాంక్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్ గౌడ్, మాజీ కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఓమర్, మాజీ కౌన్సిలర్ గుండేటి శేఖర్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ అమీర్, సిద్ధ రాములు, నవీన్, దేవుల నాయక్, జాయిముర్రే తదితరులు పాల్గొన్నారు.

# జూదం స్థావరంపై పోలీసుల దాడి

**8 మంది అరెస్టు.. రూ.10,587 నగదు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం**



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి:–** మెదక్ జిల్లా తూప్రాన్‌లోని గీతా స్కూల్ వెంచర్ సమీపంలో అక్రమంగా జూదం నిర్వహిస్తున్న స్థావరంపై పోలీసులు శుక్రవారం దాడి నిర్వహించారు.ఈ సందర్భంగా జూదం ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.10,587 నగదు,7 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టైన వారిలో మల్లబోయిన గణేష్, ఇటుక్యాల రేవంత్‌రెడ్డి, మస్కూరి రాజు, కుమ్మరి మొగిలి, చిరుమాని పరమేశ్, పైనం సాయికుమార్, మంతూరి రాజశేఖర్, వెంచర్ల రాజు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ..జిల్లాలో జూదం, క్రికెట్ బెట్టింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇటువంటి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో జూదం లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# అయ్యప్ప ఆలయ రజతోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు..

**గోపుర శిఖరానికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు..**





**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్ :–** మెదక్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న రజతోత్సవ మహోత్సవాలలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు శుక్రవారం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ గోపుర శిఖరానికి అభిషేకం నిర్వహించి, అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ఎస్పీకి తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, జిల్లా శాంతి భద్రతలు మరింత బలోపేతం కావాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు.రజతోత్సవాల సందర్భంగా అయ్యప్ప భక్త సేవా సమాజం సభ్యులు ఎస్పీని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యే విజయాలకు పునాది కలెక్టర్ ప్రతిమా సింగ్

**ఐఐటీ వారణాసిలో సీటు సాధించిన రాఘవేందర్‌ను అభినందించిన కలెక్టర్..**





**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ ప్రతినిధి:–** విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. హవేలీఘనపూర్ మండలం పోచంరాల్ తండాకు చెందిన విద్యార్థి బడావత్ రాఘవేందర్ ఐఐటీ వారణాసి (బీహెచ్‌యూ)లో ప్రవేశం పొందిన సందర్భంగా శుక్రవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశాడు. రాఘవేందర్ బూరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివాడు.బీసీ హాస్టల్‌లో ఉంటూ విద్యను కొనసాగించాడు.పదో తరగతిలో ప్రతిభ కనబర్చడంతో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలోని బెస్ట్ అవైలబుల్ కాలేజెస్ (బీఏసీ) పథకం ద్వారా హైదరాబాద్ బోడుప్పల్‌లోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఉచిత సీటు పొందాడు.ఇంటర్మీడియట్ పూర్తిచేసిన అనంతరం ఈఏపీసెట్‌లో సుమారు 2 వేల లోపు ర్యాంకు సాధించాడు. జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించడమే కాకుండా జేఈఈ అడ్వాన్స్‌డ్‌లోనూ ప్రతిభ కనబర్చి ఐఐటీ వారణాసిలో కంప్యూటింగ్ అండ్ మ్యాథమెటిక్స్ విభాగంలో ప్రవేశం పొందాడు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ విద్యార్థిని అభినందించారు.మారుమూల గ్రామం నుంచి ఐఐటీ వరకు చేరుకోవడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఉన్నత విద్యాభ్యాసానికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీఆర్వో అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి రాజు, ఏఎస్‌వో నవీన్, జిల్లా అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి మురళీమోహన్, ప్రధానోపాధ్యాయుడు రమేష్, విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

**SVSB అపార్ట్మెంట్ లో సొంత నిధులతో బోరు, స్వాగత తోరణం..**
**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**రామచంద్రాపురం,వాస్తవ తెలంగాణ న్యూస్:** రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీ, ఎస్వీఎస్‌బీ అవతార్ అపార్ట్మెంట్ వాసుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా SVSB అవతార్ అపార్ట్మెంట్ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. అపార్ట్మెంట్ వాసుల విజ్ఞప్తి మేరకు 24 గంటల్లోగా నూతన బోర్వెల్ వేయించడంతోపాటు స్వాగతం తోరణం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం శ్రీ సాయి నగర్ కాలనీ వాసులతో మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం సొసైటీ కార్యాలయ భవనం, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జాతీయ రహదారి నుండి కాలనీ లోపలికి వెళ్లేందుకు ర్యాంపులతో పాటు బెల్ మౌత్ రోడ్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బస్ డిపో రోడ్డుతో పాటు కాలనీల అంతర్గత రోడ్ల మరమ్మతుకు నిధులు కేటాయిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ కాలనీ అభివృద్ధికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య, ఈఈ సురేష్, డిఈలు వెంకటరమణ, శివకుమార్, నాగరాజు, సీనియర్ నాయకులు పరమేష్, ఐలేష్, కుమార్ గౌడ్, రాజు, కాలనీల అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, రవి కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**రామచంద్రాపురం,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తెల్లాపూర్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ రంగాల కార్మికుల సంఘం తెల్లాపూర్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఈ నేపథ్యంలో భవన నిర్మాణ రంగ కార్మికుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం కోసం అతి త్వరలో స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ తగు ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ తరపున ప్రతి కార్మికుడు గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, శ్రీశైలం, దయాకర్, శ్రీ పాల్ రెడ్డి, నాగరాజు, సాగర్, హర్ష, ఇంద్రారెడ్డి, సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో మూడు కోట్ల 13 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి










**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో మూడు కోట్ల 13 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం ఉదయం మున్సిపల్ పాలకవర్గం తో కలిసి పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధికి దశల వారీగా నిధులు మంజూరు చేస్తూ..అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రజలకు జవాబుదారిగా పనిచేసినప్పుడే వారి మన్ననలు పొందుతామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు..స్థానిక పరిశ్రమల ద్వారా సి ఎస్ ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అనంతరం గుమ్మదలలో నిర్మించిన ముదిరాజ్ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెట్టుబడులకు ఏపీ.. స్వర్గధామం!

## మ్యానుఫ్యాక్చరింగ్ హబ్

- దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లో అనుమతులు
- మౌలిక సదుపాయాలు, వివిధ రకాల రాయితీలు
- కోల్‌కోతా పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేష్ భేటీ

మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దుతున్నామని, ఇప్పటికే పలు ప్రముఖ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయని మంత్రి నారా లోకేష్ అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా పర్యటనలో ఉన్న ఆయన.. శుక్రవారం వీసా స్టీల్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ విశాల్ అగర్వాల్, ఇమామీ గ్రూప్ డైరక్టర్ ఆదిత్య అగర్వాల్, శ్రీ సిమెంట్స్ వైస్ చైర్మన్ ప్రశాంత్ బంగూర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు, విధానాలను ప్రశంసించారు. పెట్టుబడులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తామని, ప్రస్తుతం తమ రాష్ట్రం ఇన్వేస్టర్లకు స్వర్గధామంగా ఉందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లోనే అన్ని అనుమతులు ఇస్తామన్నారు. మౌలిక సదుపాయల కల్పనతో పాటు అనేక రాయితీలు కల్పిస్తున్నామన్నారు.. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికి తమ వంతు సహకరించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనకు వ్యూహాత్మకంగా సంస్కరణలను అమలుచేస్తున్న తీరును లోకేష్ వివరించారు. దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక పెట్టుబడులలో ఒకటైన 'ఆర్సెలర్ మిట్టల్, నిప్పాన్ స్టీల్స్, ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ పనులు ఇప్పటికే అనకాపల్లి సమీపంలో ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.

### పశ్చిమ బెంగాల్ ముక్యమంత్రితో భేటీ..

ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక బంధాన్ని, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగుపడింది. మంత్రి లోకేష్ కోల్‌కతా పర్యటనలో భాగంగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బెంగాల్ ముఖ్యమంత్రి సువెందును.. మంత్రి లోకేష్‌కు ఆత్మీయ స్వాగతం పలుకుతూ, మంగళగిరి ప్రత్యేక చేనేత శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో మంత్రి లోకేష్.. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సరికొత్త పాలనా సంస్కరణలను సువేందు అధికారికి వివరించారు. అత్యాధునిక సాంకేతికతను జోడించి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలను అవినీతి రహితంగా, అత్యంత పారదర్శకంగా అందిస్తున్న తీరును తెలియజేశారు. దీనితో పాటు, ఏపీలో పెట్టుబడులను వేగంగా ఆకర్షించేందుకు తాము తీసుకొచ్చిన 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. డిజిటల్ గవర్నెన్స్, రియల్ టైమ్ మానిటరింగ్ సిస్టమ్స్ ద్వారా పాలనలో అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్నామని లోకేష్ పేర్కొన్నారు.

## వనమే మనం..



ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ఆగేది లేదని అన్నారు. మూసీ ప్రక్షాళన చేపట్టి భువనగిరి, నల్లగొండ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందిదామంటే అందులోనూ రాజకీయాలు చేస్తున్నారన్నారు. భువనగిరి ప్రాంతాల్లో మూసీ ప్రవహించే ప్రాంతాల్లో పిల్లలకు పెండ్లి అయ్యే పరిస్థితి లేదన్నారు. ఇంతటి ప్రమాదకరమైన పరిస్థితిలో మూసీని శుద్ధి చేసుకుందామంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు మూసీ ప్రక్షాళన చేసి తీరుతానని సీఎం తేల్చి చెప్పారు. అటవీ భూమిని కొంత మంది కబ్జాపెట్టి ప్రయివేటు భూమిగా సృష్టించే క్రమంలో న్యాయ స్థానంలో అనుభవం గల న్యాయవాదులను పెట్టి అటవీ భూమిని కాపాడటంలో ప్రభుత్వం విజయం సాధించందన్నారు. హైడ్రా అంటే గత పాలకులకు వణుకు పుడుతుందన్నారు. ఫ్యూచర్ సిటీలో కెమికల్ కంపెనీలు పెడుతానని ఓ పోడుగాయన అంటుండు.. దమ్ముంటే ఆయన వచ్చే ఎన్నికల్లో సిద్ధిపేటలో గెలవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావును ఉద్దేశించి సీఎం వ్యాఖ్యనించారు.

**అటవీ భూముల కాపాడటమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి శ్రీధర్ బాబు**

రాష్ట్రంలో ఆటవీ భూములను కాపాడటమే కాకుండా.. ఆ ప్రాంతలోని జీవించే వన్య ప్రాణులను కాపాడుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఇందులో భాగంగానే వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకుందన్నారు. సుప్రీం కోర్టులో 16 ఎకరాల భూమి కోసం ప్రత్యేక చొరవ తీసుకుని విజయం సాధించమన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా పెట్టుబడులు రావాలని, ఆటవీ శాఖకు సంబంధం లేని భూమిని తీసుకునే ప్రయత్నం చేస్తే.. ఆర్టిఫిషల్ ఉపయోగించుకుని లేని మొక్కలను, జీవులను చూపించారన్నారు.

**వన మహోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా విజయవంతం చేద్దాం : మంత్రి కొండ సురేఖ**

ఈ ఏడాది వన మహోత్సవంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యమని అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. "ప్రతి నవజాత శిశువు పేరుతో ఒక మొక్క" నాటాలని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుకు విశేష స్పందన వచ్చిందన్నారు. గుర్రంగూడ అటవీ ప్రాంతాన్ని 424 ఎకరాల 31 గుంటలతో రిజర్వ్ ఫారెస్ట్‌గా అభివృద్ధికి కార్యాచరణ చేపట్టామన్నారు. ప్రతి ఏటా అటవీ సంరక్షణలో నిబద్ధతతో పనిచేస్తున్న సిబ్బందికి పురస్కారాలు ప్రదానం చేస్తామన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలను త్వరతగతిన పూర్తి చేయాలి




మైనారిటీల కోసం కొత్తగా స్మశాన వాటికల కోసం స్థలాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ల ను ఆయన ఆదేశించారు. వక్ఫ్ భూముల పరిరక్షణకు చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు చెప్పారు. ఉర్దూ అకాడమీ గోల్డెన్ జూబ్లీ (స్వర్ణోత్సవాల) సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉర్దూ సంస్కృతిని ప్రతిబింబించేలా పెద్ద ఎత్తున 'ముషాయిరా' (కవి సమ్మేళనాలు) నిర్వహించనున్నట్టు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈ కార్యక్రమం నిర్వాహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 20 మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉండగా, మరో 17 నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు డిప్యూటీ సీఎం దృష్టికి తెచ్చారు. వక్ఫ్, ఇతర భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు తగిన చట్టపరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను భట్టి ఆదేశించారు. అలాగే, మైనారిటీల స్మశాన వాటికల చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణానికి ప్రాధాన్యతనివ్వాలనీ, ఇందుకోసం తక్షణమే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని కోరారు. ముస్లీం జనాభా ఎక్కువగా ఉన్న జిల్లా, డివిజన్ కేంద్రాల్లో స్మశాన వాటికల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను సేకరించి కేటాయించాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరంలో జరగబోయే మొహర్రం వేడుకల సందర్భంగా, 9వ రోజున నిర్వహించే ప్రత్యేక కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ కోరగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి, తప్పకుండా హాజరవుతానని తెలిపారు.లు.

**డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి : మంత్రి మహ్మద్ అజహరుద్దీన్**

రాష్ట్రంలో మైనారిటీలకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు బాలురకు 10, బాలికలకు 10 మైనారిటీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ ప్రతిపాదించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న 37 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వేగంగా పూర్తి చేయాలనీ, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న 20 కొత్త మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను త్వరగా ప్రారంభించి విద్యా కార్యకలాపాలు ప్రారంభించాలని సూచించారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంస్థలకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం సుమారు రూ.130 కోట్లు విడుదల చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. హజ్ యాత్రికులకు మెరుగైన వసతి మరియు సౌకర్యాలు కల్పించేందుకు శంషాబాద్ సమీపంలోని మామిడిపల్లి గ్రామంలో, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో రూ.86 కోట్ల అంచనా వ్యయంతో శాశ్వత హజ్ హౌస్ రుబాత్ నిర్మాణానికి ఆమోదం కోరారు. క్రైస్తవుల కోసం రెండు ఎకరాల విస్తీర్ణంలో రూ.69 కోట్ల అంచనా వ్యయంతో ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనను కూడా సమర్పించారు. సమావేశంలో పెండింగ్‌లో ఉన్న షాదీఖానా ప్రాజెక్టులు, ఉర్దూ అకాడమీ కార్యక్రమాలు, అలాగే ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా ఘనమైన ముషాయిరా నిర్వహణకు సంబంధించిన ప్రతిపాదనలపై కూడా చర్చ జరిగింది. వక్ఫ్ బోర్డు ఉద్యోగుల సమస్యలు, ఇమాములు మరియు ముయజిన్ల సంక్షేమ చర్యలు, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, రాష్ట్రవ్యాప్తంగా ఖబర్‌స్తాన్ల అభివృద్ధి వంటి అంశాలపై కూడా సమావేశంలో సమగ్రంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ? ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉప్పల్, ఫైనాన్స్ సెక్రెటరీ సిక్తా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జులై ఒకటి నుంచి 11 శాతం ఫిట్‌మెంట్



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై సచివాలయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2023-26 మధ్యకాలంలో ప్రజా పాలన ప్రభుత్వం రూ.1,078 కోట్ల వ్యయంతో 2,815 నూతన బస్సులను కొనుగోలు చేసిందని తెలిపారు. అలాగే ఏటూరు నాగారం, పెద్దపల్లి ప్రాంతాల్లో రెండు కొత్త డిపోలను మంజూరు చేసినట్టు తెలిపారు.తార్నాక ఆర్టీసీ ఆసుపత్రిని ప్రాథమిక వైద్య సేవల స్థాయి నుంచి సూపర్ స్పెషాలిటీ సేవలు అందించే ఆసుపత్రిగా అభివృద్ధి చేసినట్టు తెలిపారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్, మెడికల్ ఇన్వాలిడేషన్ కింద మొత్తం 1,137 కారుణ్య నియామకాలు చేసినట్టు చెప్పారు. వీరిలో 888 మంది కండక్టర్లు, 10 మంది డ్రైవర్లు, 43 మంది శ్రామిక్‌లు, 196 మంది కానిస్టేబుళ్లు ఉన్నారని వివరించారు.ఆర్టీసీ ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల సీఎస్ఎస్ బకాయిలు రూ.1,096.90 కోట్ల నుంచి రూ.862 కోట్లకు తగ్గాయనీ, పీఎఫ్ బకాయిలు రూ.2,018.15 కోట్ల నుంచి రూ.1,714.39 కోట్లకు తగ్గాయని తెలిపారు.అలాగే ఎస్ఆర్బీఎస్, ఎస్బీటీ బకాయిలను కూడా రూ.493.02 కోట్ల మేర తగ్గించినట్టు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అర్హులైన కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వీసు నుంచి తొలగించబడిన 490 మంది ఉద్యోగుల్లో ఇప్పటికే 244 మందిని విధుల్లోకి తీసుకున్నామనీ, మిగిలిన కేసులను త్వరితగతిన పరిశీలించాలని సూచించారు. మహాలక్ష్మీ పథకం మహిళల ఆర్థిక సాధికారతపై చూపుతున్న ప్రభావాన్ని అధ్యయనం చేసి ఫీడ్‌బ్యాక్ నమోదు చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలను 553 బస్సులకు యజమానులుగా చేసి ఆర్టీసీకి అద్దె ప్రాతిపదికన అందిస్తున్న నేపథ్యంలో వారి అభిప్రాయాలను కూడా సేకరించాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,050 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయనీ, అవి ఏ రూట్లలో నడుస్తున్నాయి, లాభదాయక రూట్లు ఏవి, నష్టాలు వస్తున్న మార్గాలు ఏవి అనే అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు, 38,128 మంది ఉద్యోగులు ఉండగా, ప్రతిరోజూ 35 లక్షల కిలోమీటర్ల మేర ప్రయాణించి సుమారు 61 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తున్నాయని తెలిపారు.నాగర్‌కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులు వేగవంతం చేయాలని, ములుగు బస్ స్టేషన్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వారం రోజుల్లో వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్‌లకు శంకుస్థాపన నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మునుగోడు, చండూరు, మర్రిగూడ బస్ స్టేషన్‌ల పునరుద్ధరణ పనులు, నాంపల్లి బస్ స్టేషన్ స్థల పరిశీలనపై సమీక్ష నిర్వహించారు. మధిర బస్ స్టేషన్ పనులు వేగవంతం చేయాలనీ, మహబూబ్‌నగర్ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా బస్ స్టేషన్‌కు శంకుస్థాపన జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్‌లకు త్వరలో శంకు స్థాపనలు నిర్వహించాలని సూచించారు. గోదావరిఖని బస్ స్టేషన్‌ను వాణిజ్యపరంగా మరింత సమర్థవంతంగా వినియోగిం చుకోవాలని చెప్పారు. మంచిర్యాల, చెన్నూరు, మెదక్, బెల్లంపల్లి , పరకాల , ములకనూరు, ధర్మపురి ,మక్తల్ బస్ స్టేషన్ లను అధికారులు ప్రత్యేకంగా విజిట్ చేసి అవసరమైన చోట బస్ స్టేషన్ ల నిర్మాణం, రెనోవేషన్ పై నివేదిక అందించాలని ఆదేశించారు.ఆర్టీసీ సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆర్పీఎస్-2021కు సంబంధించిన 11 శాతం ఫిట్‌మెంట్‌ను జూలై 1 నుంచి అమలు చేస్తున్నట్టు మంత్రి ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల అధికారితో చర్చించి సంఘాల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించారు.ఆత్మహత్య చేసుకున్న ఉద్యోగి శంకర్ కుటుంబానికి ఉద్యోగుల నుంచి సేకరించిన నిధులతో త్వరలో రూ.1 కోటి చెక్కు అందజేయడంతో పాటు కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఉద్యోగుల ప్రమాద బీమా పథకం కింద ఇప్పటివరకు 11 కేసులను పరిష్కరించి ఒక్కో కుటుంబానికి రూ.1 కోటి చొప్పున చెక్కులు అందించినట్టు తెలిపారు. కాలుష్య నియంత్రణ, ఈవీ విధానం, ఎలక్ట్రిక్ బస్సుల విస్తరణపై దక్షిణ భారత రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, కమిషనర్లు, ఆర్టీసీ ఎండీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్ స్టేషన్‌ల అభివృద్ధికి అవసరమైన భూ బదలాయింపు ప్రక్రియలను వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,ఈడి లు ,ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# ఎర్రచీరలో.. మెరుపుల చిట్టి!

## దేవకన్యలా హొయలు



టాలీవుడ్ లో జాతి రత్నాలు సినిమాలో 'చిట్టి' పాత్రతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకుంది హైదరాబాదీ బ్యూటీ ఫరియా అబ్దుల్లా. తన పొడుగు కాళ్ల అందంతో, నేచురల్ యాక్టింగ్‌తో కుర్రకారును పడేసిన ఈ ముద్దుగుమ్మ, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఎప్పుడూ క్యూట్‌గా కనిపించే ఫరియా, ఈసారి ఎర్రటి చీరలో క్లాసీ అండ్ హాట్ లుక్‌తో దర్శనమిచ్చింది. ఈ రేంజ్ గ్లామర్ ట్రీట్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఫరియా అబ్దుల్లా తాజాగా ఒక ఈవెంట్ కోసం ట్రెడిషనల్ లుక్‌ను ఎంచుకుంది. ముదురు ఎరుపు రంగు శారీలో ఆమె దేవకన్యలా మెరిసిపోయింది. ఈ చీరకు మ్యాచింగ్‌గా హెవీ వర్క్ ఉన్న స్లీవ్‌లెస్ బ్లౌజ్‌ను ధరించింది. ఈ బ్లౌజ్ డిజైన్ 'స్వీట్‌హార్ట్ నెక్ లైన్'తో ఉండటం వల్ల ఆమె లుక్‌కు మోడ్రన్ టచ్ వచ్చింది. 'ఎమ్‌ప్రా అఫీషియల్' బ్రాండ్ నుండి వచ్చిన ఈ అవుట్‌ఫిట్‌ను ఐశ్వర్య అనే స్టైలిస్ట్ ఎంతో అందంగా డిజైన్ చేశారు.

ఈ ఎరుపు రరంగు చీర అందాన్ని మరింత పెంచేలా 'షోల్డ్‌షేర్నీ' బ్రాండ్‌కు చెందిన ట్రెడిషనల్ స్టేట్‌మెంట్ ఇయర్ రింగ్స్ ధరించింది. ఫరియాకు ఉన్న పొడవాటి జుట్టు, ఆకర్షణీయమైన కళ్ళు ఈ ఫోటోలలో మరింత హైలైట్ అయ్యాయి. ఇక తన కిల్లింగ్ ఎక్స్‌ప్రెషన్స్‌తో కెమెరాకు ఇచ్చిన పోజులు చూస్తుంటే మాస్‌గా చెప్పాలంటే నెటిజన్లకు ఫ్యూజులు ఎగిరిపోతున్నాయి.

# ఓటీటీలో సినీ సందడి

- ఈ వారం ఏకంగా 16 మూవీలు
- దురంధర్ 2 తెలుగు వెర్షన్ రిలీజ్
- సేవ్ ద టైగర్స్ 3 రచ్చ
- దృశ్యం3 సస్పెన్స్ థ్రిల్లర్ స్ట్రీమింగ్






వీకెండ్ వచ్చిందంటే చాలు ఓటీటీల్లో సినిమాలు తెగ సందడి చేస్తున్నాయి. థియేటర్స్ లో కొత్త సినిమాలు ప్రేక్షకులను అలరిస్తుంటే .. ఓటీటీల్లో కొన్ని సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం థియేటర్స్ లో పెద్ది సినిమా రచ్చ చేస్తుంది. రామ్ చరణ్ నటించిన పెద్ది సినిమా ఏకంగా రూ. 400కోట్లు వసూల్ చేసి థియేటర్స్ లో దిగ్విజయంగా దూసుకుపోతుంది. అలాగే సమంత ప్రధాన పాత్రలో నటించిన మా ఇంటి బంగారం సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. వీటితో పాటు ఓటీటీలో విడుదలైన కొన్ని సినిమాలు ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. ఇప్పటికే ఎన్నో సూపర్ హిట్ సినిమాలు ఓటీటీల్లో అందుబాటులో ఉన్నాయి. ఇక ఈ వీకెండ్ మరికొన్ని సినిమాలు కూడా ఓటీటీల్లోకి వచ్చేశాయి. ఈ శుక్రవారం ఏకంగా 16 సినిమాలు, సిరీస్ లు అందుబాటులోకి వచ్చాయి. ఈవారం ఓటీటీలోకి వచ్చిన సినిమాల్లో కొన్ని సినిమాలు చాలా స్పెషల్.. థియేటర్స్ లో మంచి టాక్ తెచ్చుకున్న ఆ సినిమాలు ఇప్పుడు ఓటీటీలో అలరించడానికి రెడీ అవుతున్నాయి.

### నెట్‌ఫ్లిక్స్

1. ధురంధర్ 2 - (తెలుగు డబ్బింగ్)
2. వాయిస్ మెయిల్స్ ఫర్ ఇసబెల్లే
3. హస్బెండ్స్ ఇన్ యాక్షన్
4. ఒయాసిస్
5. ఐ విల్ ఫైండ్ యూ

### హాట్‌స్టార్

9. సేవ్ ద టైగర్స్ 3
10. అతిరథి
11. తుక్రా కే మేరా ప్యార్ సీజన్ 2

### అమెజాన్ ప్రైమ్

6. మనితన్ దైవమగళం - తమిళ మూవీ
7. గిన్నీ వెడ్స్ సన్నీ 2 - హిందీ చిత్రం
8. దృశ్యం 3 - (స్ట్రీమింగ్)

### ఆహా

12. రేజర్
13. థ్యాంక్యూ సుబ్బారావ్
14. ధైర్యే సాహసే అమృత

### సన్ నెక్స్ట్

15. ఆషాన్

ఆపిల్ టీవీ ప్లస్

16 షుగర్ సీజన్ 2



# సుడిగాలి భామ.. రీ ఎంట్రీ!

## మోడ్రన్ డ్రెస్‌లో హాట్ షో

గుజరాతీ భామ మోనాల్ గజ్జర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. అల్లరి నరేష్ 'సుడిగాడు' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత 'బిగ్‌బాస్ తెలుగు సీజన్ 4'తో తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ భామ సాంప్రదాయ చీరకట్టులో దేవలోక రంభలా కనిపించే మోనాల్, అటు మోడరన్ డ్రెస్సుల్లోనూ తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తుంటుంది. తాజా ఫొటోషూట్‌లో మోనాల్ గజ్జర్ స్టైలిష్ అండ్ మోడరన్ ఆల్-బ్లాక్ కో-ఆర్డ్ సెట్‌లో మెరిసిపోయింది. డీప్ ప్లంగింగ్ వీ-నెక్‌లైన్, నడుము భాగంలో కటౌట్ డిజైన్, కింద ఫ్లేర్డ్ రఫుల్డ్ పెప్లమ్ హెమ్‌తో ఉన్న స్లీవ్‌లెస్ టాప్ ఆమెకు పర్ఫెక్ట్ లుక్ ఇచ్చింది. ఇక దీనికి మ్యాచింగ్‌గా హై-వైస్టెడ్, ఫ్లోవీ వైడ్-లెగ్ బ్లాక్ ట్రౌజర్స్ ధరించి తన టాప్ స్టైలింగ్‌ను మరింత బ్యాలెన్స్ చేసింది. ఈ మోడరన్ దుస్తుల్లో మోనాల్ గ్లామర్ నెక్స్ట్ లెవెల్‌లో ఉందంటున్నారు ఫ్యాన్స్. ఈ స్టైలిష్ అవుట్‌ఫిట్‌కు తగ్గట్టుగా మోనాల్ సింపుల్, మినిమల్ యాక్సెసరీస్‌తో మెరిసింది. ఇక చేతికి ఒక మెటాలిక్ వాచ్, స్టైలిష్ బ్రాస్లెట్ మరియు వేలికి ఒక పెద్ద కాక్టెయిల్ రింగ్ పెట్టుకుని తన లుక్‌కు మరింత రాయల్ టచ్ ఇచ్చింది. ఇక ఎప్పటిలాగానే తన సహజమైన చిరునవ్వు, ఆకర్షణీయమైన కళ్ళు మరియు అదిరిపోయే పోజులతో కెమెరాకు చిక్కి ఫ్యాన్స్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. ఈ అదిరిపోయే ఫొటోలతో పాటు మోనాల్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన క్యాప్షన్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. "గ్లో-అప్ అంటే అందంగా మారడం నా గోల్ కాదు.. కమ్‌బ్యాక్ ఇవ్వడమే నా అసలు లక్ష్యం" అంటూ ఒక పవర్‌ఫుల్ లైన్ రాసుకొచ్చింది. ఈ క్యాప్షన్ చూసిన నెటిజన్లు, మోనాల్ సరికొత్త ప్రాజెక్ట్‌లతో ఇండస్ట్రీలోకి గట్టి కమ్‌బ్యాక్ ఇవ్వడానికి రెడీ అయిందని కామెంట్స్ చేస్తున్నారు.

# సంక్రాంతికి మళ్లీ వస్తున్నాం

## వెంకీ మామతో అనిల్ కొత్త మూవీ

- హీరోయిన్లుగా కృతిశెట్టి, కీర్తీ సురేష్
- సెకండ్ హీరోగా కళ్యాణ్‌రామ్




టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవితో 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా తీసి ఏకంగా 300 కోట్ల వసూళ్లతో ఇండస్ట్రీని షేక్ చేసిన సూపర్ హిట్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో వచ్చేశారు. విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్‌ల కాంబినేషన్‌లో ఆయన ఒక భారీ మల్టీస్టారర్ మూవీని అనౌన్స్ చేశారు. నేడు ఈ సినిమా పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో చాలా గ్రాండ్‌గా జరిగాయి. అయితే ఓపెనింగ్ రోజే ఒక వినూత్నమైన, ఫన్నీ ప్రమోషన్ ట్విస్ట్‌తో ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అవ్వడం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

### క్లాప్ కొట్టిన అల్లు అరవింద్..

ఈ మూవీ ఓపెనింగ్ వేడుకకు టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్స్ అంతా హాజరయ్యారు. దిల్ రాజు, సురేష్ బాబు, శిరీష్ రెడ్డి చిత్ర యూనిట్‌కు స్క్రిప్ట్ అందించగా.. అల్లు అరవింద్ క్లాప్ కొట్టారు. అయితే విశేషం ఏంటంటే, ఈ సినిమా ఫస్ట్ షాట్‌కు లెజెండరీ డైరెక్టర్ కె. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించారు. ఇక పూజా కార్యక్రమం రోజే థియేటర్లలో నవ్వులు పూయించే రేంజ్‌లో ఒక క్రేజీ అండ్ ఫన్నీ కాన్సెప్ట్‌తో మొదటి షాట్‌ను డిజైన్ చేయడం ఇక్కడ విశేషం.

### మొదటి రోజే హీరోయిన్లు మారిపోయిన ట్విస్ట్:

ఫస్ట్ షాట్‌లో ఒక హిలేరియస్ ట్విస్ట్ ప్లాన్ చేశారు. మొదట వెంకటేష్ పక్కన కృతిశెట్టి, కళ్యాణ్ రామ్ పక్కన కీర్తి సురేష్ నిలబడతారు. ఇక ఆ తర్వాత హీరోలిద్దరూ ఒకరినొకరు చూసుకుని షాక్ అవుతారు. వెంటనే ఇద్దరు హీరోయిన్లు తమ ప్లేస్‌లను మార్చుకుని.. వెంకీ పక్కన కీర్తి, కళ్యాణ్ రామ్ పక్కన కృతిశెట్టి వచ్చి నిలబడతారు. ఈ ఫన్నీ ఐడియా ఇచ్చింది మరెవరో కాదు, రాఘవేంద్రరావు నట! అనిల్ రావిపూడి దాన్ని తన మార్క్ కామెడీతో ఎగ్జిక్యూట్ చేయడంతో ఈ ఫస్ట్ షాట్ వీడియో నెట్‌లో హల్‌చల్ చేస్తోంది.

### సంక్రాంతి కానుకగా ఐదోసారి 'వెంకీ - అనిల్' మ్యాజిక్:

ఎఫ్2, ఎఫ్3, సంక్రాంతికి వస్తున్నాం , మన శంకర వరప్రసాద్ గారు చిత్రాల తర్వాత వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్న ఐదో సినిమా ఇది. ఈసారి నందమూరి కళ్యాణ్ రామ్ కూడా తోడవడంతో సంక్రాంతికి ఫుల్ మీల్స్ గ్యారెంటీ అనిపిస్తోంది. ఈ సినిమా కోసం అనిల్ దాదాపు నాలుగు నెలలు స్క్రిప్ట్‌పై వర్క్ చేశారట. వెంకీ, కళ్యాణ్ రామ్‌లను మునుపెన్నడూ చూడని సరికొత్త కామెడీ అండ్ యాక్షన్ రోల్స్‌లో చూపించబోతున్నారు. ఈ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ కుమార్ మొదటి సారి అనిల్ రావిపూడి సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఇక సాహు గారపాటి, జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తుండగా, సురేష్ బాబు సమర్పిస్తున్నారు. ఓపెనింగ్ రోజే సక్సెస్ మీట్ రేంజ్‌లో పాజిటివ్ వైబ్స్‌తో ఈ వేడుక ముగిసింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794